


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 10 జులై 2025 పేజీలు 07


### బహుళార్థక సాధక కేంద్రాన్ని
## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**వాంకిడి,జులై 09, సూర్య మేజర్ న్యూస్ :**
బహుళార్థక సాధక కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.



బుధవారం జిల్లాలోని వాంకిడి మండలం లింబుగూడ గ్రామంలోని బహుళార్థక సాధక కేంద్రాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బహుళార్థక సాధక ప్రయోజన కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేంద్రానికి సంబంధించిన పెయింటింగ్, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఈ కేంద్రాన్ని సరైన పద్ధతిలో ఉపయోగించుకొని ప్రయోజనం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

❄ పథకాల అమలులో పారదర్శకత అవసరం

❄ పట్టణ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

❄ పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది

❄ ఎంపీ గోడం నగేష్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు సమర్ధవంతంగా అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశానికి ఎంపీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,అవి పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలు చేయాలనీ స్పష్టం చేశారు. ( మిగితా...2లో )

### తప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు
## మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి




### నానో-డి.ఎ.పి వాడకం పై
## అవగాహన కల్పించాలి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**
కలెక్టర్ సమావేశం మందిరంలో బుధవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి నానో డీఏపీ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోరమాండెల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నానో ఎరువులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు నానో ఎరువుల ఉపయోగం, వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. సాంకేతికత ఆధారిత వ్యవసాయ విధానాలు స్వీకరించాల్సిన అవసరం ఉందని, నానో ఎరువులు మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాక, పంట దిగుబడుల పెంపును కూడా కలుగజేస్తాయని పేర్కొన్నారు. ( మిగితా...2లో )



### ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా
## రైతులను ప్రోత్సహించాలి
### - కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ణ్
### జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత,



ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామంలోని టస్సార్ ఫామ్,, బేసిక్ సీడ్ మల్టిప్లికేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్, చెన్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం, భీమారం మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ ఆయిల్ ఫాం నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేసేలా, సాగు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు అందించే పథకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా వివరాలు తెలియచేయాలని, నాణ్యత గల ఆయిల్ ఫామ్ మొక్కలను రైతులకు అందించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో సోమిశెట్టి రామయ్య అనే రైతు తనకు ఉన్న భూమిలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, సొరకాయ, టమాటో ఇతర కూరగాయల రకాల సాగు, ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తాను సాగు చేస్తున్న పంటల వివరాలు అధికారులకు తెలియజేశారు. కూరగాయల సాగుకు 50 శాతం రాయితీ, శాశ్వత పందిరి, మల్చింగ్ సాగుకు 50 శాతం రాయితీ, బిందు సేద్యం పరికరాలపై 90 రాయితీ లభించిందని, తన పంట సాగుకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ( మిగితా..2లో )

### వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఇంటి స్థలాలు కేటాయించి
## ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి
### - ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు

**మంచిర్యాల,09 జులై, సూర్య మేజర్ న్యూస్ :**
జర్నలిస్టులు చాలా పేదవారు,ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్నారని, వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్‌నాయకులువినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, మిగితా..2లో

సూర్య www.suryaa.com

గురువారం 10 జులై 2025

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**- పథకాల అమలులో పారదర్శకత అవసరం - పట్టణ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి - పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది - ఎంపీ గోడం నగేష్**

మొదటి పేజీ తరువాయి...

ఆర్టికల్ 275(1), సిసిడిపి (కంప్రహెన్సివ్ కన్జర్వేషన్ అండ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్), ఎంపిసి.(మిషన్ ఫర్ ప్రోటీన్ చెయిన్) వంటి పథకాల కింద జిల్లాకు వచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రతి కూలికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి అనుసంధానంగా జిల్లాలో చేపట్టిన రోడ్లు, (గ్రా వ ం ప ం చా య ్ ం తీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు, అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించాలనీ, నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు వేగంగా పూర్తిచేయాలనీ స్పష్టం చేశారు. అన్ని ఇంజినీరింగ్ శాఖలు, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అధికారులంతా ప్రతి పనిని స్వయంగా తనిఖీ చేసి, పనులన్నింటినీ పారదర్శకంగా, నాణ్యతతో పూర్తిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రణాళికాబద్ధంగా, సమగ్రంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి అమృత్ 2.0, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన, పీఎం శ్రీ పథకాలకు గుణాత్మకంగా అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన (పిఎం-కిసాన్) పథకానికి జిల్లాలో అర్హత కలిగిన రైతులందరికీ తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, పథకానికి అర్హత కలిగిన ప్రతి రైతుకు లబ్ధి అందేలా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత తలెత్తకూడదని, వ్యవసాయ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాశాఖలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, అదనపు తరగతి గదుల



నిర్మాణం చేపట్టాలని, విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని రకాల రుణాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, విద్య, వైద్య, గిరిజన, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, మున్సిపల్, సంక్షేమ తదితర శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల వారీగా పథకాలు ఎలా అమలవుతున్నాయో సమీక్షించి, అధికారులకు ఎంపీ అవసరమైన సూచనలు చేశారు.

పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరేందుకు అమలు బాధ్యత అధికారులపై ఉన్నదని స్పష్టం చేశారు. అన్ని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు

అనంతరం జిల్లా అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) కింద అర్హులైన ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 926 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 201 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో, 367 ప్రైవేట్ భవనాల్లో, 358 పాఠశాల భవనాల్లో అనుబంధంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. నూతనంగా 36 అంగన్వాడీ భవనాలు (ప్రతి మండలానికి 2 చొప్పున) నిర్మాణానికి అనుమతులు లభించాయని, ఇప్పటివరకు 20 భవన నిర్మాణాలు పూర్తి అయినాయని, మిగితా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో 600 మహిళా సంఘాలకు రూ.58 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 130 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, వాటిలో 36 భవనాలకు అనుమతులు మంజూరు అయినాయని తెలిపారు. ఇప్పటివరకు 10 భవనాల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి 1 కోటి 13 లక్షల నిధులను ఖర్చుచేయడం జరిగిందని వివరించారు. అలాగే జిల్లాలో రూ.47 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. అమృత్ 2.0 పథకం కింద 3 నీటి ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు లభించాయని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల్లో బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం 11 పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, 29 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు తెలిపారు. అభివృద్ధిని కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్), పవార్ రామారావు పటేల్ (ముధోల్), వెడ్మా బొజ్జు పటేల్ (ఖానాపూర్), అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా

## రైతులను ప్రోత్సహించాలి

**- కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్**

మొదటి పేజీ తరువాయి...

అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకాల లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పట్టు పరిశ్రమ అధికారి పార్వతి, అధికారులు రావుల తిరుపతి, అరుణ్, సహజ, కళ్యాణి, అర్చన, శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మ్యాట్రిక్స్ సంస్థ ప్రతినిధి, బిందు సేద్యం కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 09, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా మాధ్యమిక అధికారి కళ్యాణి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, పంచాయతీరాజ్ ఇంజనీర్ కృష్ణలతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పన, అదనపు గదుల నిర్మాణాలపై ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనాపూర్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల కల్పన, త్రాగునీరు, మూత్రశాలల నిర్మాణం, భవనాల మరమ్మత్తులు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, కంప్యూటర్లు, సి సి కెమెరాల ఏర్పాటు ఇతర పనులకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనకు అవసరమైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని,ఆస్పిరేషనల్ బ్లాక్‌లో భాగంగా తిర్యాణి మండలంలో రహదారులు, పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని,అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలల నిర్మాణాలు, విద్యుదీకరణ, భవనాల పెయింటింగ్ పనులు త్వరగా చేపట్టాలని తెలిపారు. గతంలో ప్రారంభించిన పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి&కళాశాలల ప్రిన్సిపాళు ్ళ,పంచాయతీరాజ్,గిరిజన సంక్షేమ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నానో-డి.ఎ.పి వాడకం పై

**అవగాహన కల్పించాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

మొదటి పేజీ తరువాయి...

రైతులు ఈ కొత్త పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా కోరమండల్ కంపెనీ దక్షిణ



మండల అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "గ్రోమోర్ నానో డి.ఎ.పి. పంటల ఆధారంగా సాంప్రదాయ డి.ఎ.పి వాడకాన్ని నుండి 1 బస్తా వరకు భర్తీ చేయగల సామర్థ్యం కలిగి ఉంధని , దీని లోని 60%-80% నానో కణాలు 50 నానో మీటర్ల కన్నా చిన్నవి కావడంతో, ఇవి విస్తృత ఉపరితలాన్ని కవర్ చేయగలవని అన్నారు. ఈ ద్రవరూప ఎరువు వాడకం ద్వారా వ్యవసాయ రంగంలో ఒక విప్లవాత్మక మార్పు సంభవించనుందని తెలిపారు. కోరమాండెల్ సంస్థ ప్రతినిధులు శిక్షణలో నానో ఎరువుల తయారీ విధానం, వాటి ప్రయోజనాలు, వాడే విధానం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ కంపెనీ తరపున సీనియర్ ఏ.వి.పీ. భాస్కర్ రెడ్డి, డా. సుధాకర్ రెడ్డి, నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, జిల్లా ఉద్యానశాఖ అధికారి సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు.**

మొదటి పేజీ తరువాయి..

కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్‌లు మాట్లాడుతూ భూముల ధరలు ఆకాశాన్ని అంటగా,వైద్యం చాలా పిరమైపోయిందని,ఈ నేపథ్యంలో వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో అద్దె ఇండ్లలో ఉండి చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కొందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు ( జర్నలిస్టులకు) ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు, కళ్లు మీడియానే కాబట్టి, మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి, సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సహకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి,ఈ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి, జే సతీష్, కోశాధికారి సబ్బని భాస్కర్, జాయింట్ సెక్రెటరీ బి సుమన్, జి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ సురేష్,ఈసీ మెంబర్స్ ఎం వేణుగోపాల్ గౌడ్,ఏ శ్రీనివాస్,వీరస్వామి, యూనియన్ సభ్యులు దేవరపల్లి ప్రభాకర్, మహమ్మద్ అమీరుద్దీన్,శ్రీనాథ్,మనిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి-వామపక్ష పార్టీలు

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం వామపక్ష పార్టీలు మంచిర్యాల ఐబి నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.దేశంలో పరిశ్రమ ఆధిపతుల కోసం చట్ట సవరణలు మాత్రమే 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి అన్నారు. నాలుగు లేబర్ కోడ్ అమలు చేయడం అంటే కార్మిక హక్కుల్ని కార్పోరేట్ పరిశ్రమ అధిపతులకు అప్పజెప్పడమే అన్నారు. బానిసలుగా కార్మిక వర్గాన్ని చేయడమే అన్నారు.బిజెపి ప్రభుత్వానికి కార్మిక క్షేమం కంటే వ్యాపారుల క్షేమమే ముఖ్యం అని ఈ చర్య ద్వారా తెలిసిపోయింది అని విమర్శించారు. కార్మిక చట్ట సవాళ్లు ఉపసంహరించుకోకపోతే ఢిల్లీ కేంద్రంగా జరిగిన రైతు ఉద్యమం లాగా కార్మిక ఉద్యమం వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏ ఐ టీ యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోపాల్, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, టీసియూఐ జిల్లా కార్యదర్శి దేవరాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఖలీందర్ ఆలీ ఖాన్, ముస్కే సమ్మయ్య, మిట్టపల్లి పౌలు,దాగం మల్లేష్, రేగుంట చంద్రశేఖర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, రామ, సురేఖ, అరుణ, కుసుమా, సి ఐ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భోపాల్, సిపిఎం పైల్ల ఆశయ, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ జి ప్రకాష్ కుమార్ శ్రీనివాస్ పద్మ కుమారి. ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి టీ శ్రీనివాస్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్ కుమార్, బ్రహ్మానందం, చిన్నయ్య, రాజేశం, అరుణ, శంకర్, టీ యూ సి ఐ జిల్లా కార్యదర్శి దేవరాజ్ తదితరులు పాలుగోన్నారు.




# కాగజ్‌నగర్‌లో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**కాగజ్నగర్, జూలై 9, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో బుధవారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి. దనసరి అనసూయ (సీతక్క) జన్మదిన వేడుకలను సిరిపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి, మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, చునర్ కార్ మహేష్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ సదశివ్, శంకర్ బోర్కుటే, పోచం పారేపల్లి (కొలవార్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు), టీ, అశోక్, మీరాజ్ హుస్సేన్, బాబురావు, ప్రవీణ్, ప్రశాంత్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# అసంఘటిత రంగ కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి

**సారంగాపూర్,జూలై 10, సూర్య మేజర్ న్యూస్**

అసంఘటిత రంగ కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని కోరుతూ కార్మిక యూనియన్ల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతు పలుకుతూ ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లతో కలిసి,మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు నష్టం చేసేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం పెంపొందించడం, సమాన పనికి సమాన వేతనం,కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, నిత్యవసర సరుకులను తక్కువ ధరకు అందించాలని కోరుతూ సమ్మెకు మద్దతును అందించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వనజ, రాధా, వచ్చల, స్వరూప, శ్యామల, సుశీల రాజమణి, జ్యోతి, స్వరూప, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# మనోరంజన్ సముదాయంలో గోరింటాకు కార్యక్రమం

**శ్రీరాంపూర్, జూలై 09, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో గోరింటాకు కార్యక్రమము సింగరేణి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా అధ్యక్షురాలు ఎం. ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు ఉమారాణి మాట్లాడుతూ.. సేవా మహిళలందరూ గోరింటాకు కార్యక్రమం నిర్వహించడం అభినందించదగిన విషయమని, ఆషాడ మాసంలో గోరింటాకు మహిళలందరూ పెట్టుకోవడం జరుగుతుందని, ఈ వేడుకలలో మహిళలందరూ ఆసక్తిగా పాల్గొనడం అభినందించదగిన విషయమని, సింగరేణి సేవా సమితి ద్వారా అనేకమంది మహిళలు వివిధ వృత్తి శిక్షణా కోర్సులను నేర్చుకోవడం జరుగుతుందని, వృత్తి శిక్షణ కోర్సుల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక భద్రత పొందుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ పి. కాంతారావు, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, సేవా సభ్యురాళ్ళు, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్షెట్టిపేటను అభివృద్ధి చేసి చూపిస్తా..

## - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట, జూలై 09, సూర్య మేజర్ న్యూస్**

మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పర్యవేక్షించి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న ప్రారంభించబోయే ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా అన్ని వైద్య సేవలు అందిస్తామని అన్నారు. పరిసర ప్రాంత ప్రజలందరూ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మొదలుకొని పాత బస్టాండ్ వరకు 100 ఫీట్ల రోడ్ ను వెడల్పు చేసి ఆసుపత్రికి వచ్చే అత్యవసర సేవలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య కలుగకుండా చేస్తానన్నారు. ప్రజలకోసం నేను చేస్తున్న ఈ మంచి పనుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు విలేకరులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. భారీ బహిరంగ సభతో నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఘనంగా ప్రారంభించబోతున్నామని తెలుపుటకు గర్విస్తున్నా అన్నారు. ఈ ప్రారంభోత్సవానికి వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, వివిధ శాఖల మంత్రులు హాజరవుతున్నారని అన్నారు. అనంతరం ఇక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురి అవుతున్నాయ్‌సర్ అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు విద్యా, వైద్యానికి సంబంధించి ఎలాంటి కబ్జాలను సహించబోను అన్నారు. రాసి పెట్టుకోండి గతంలో ఇదే మాట చెప్పాను ఇప్పుడు ఇదే మాట చెప్తున్నా.. కచ్చితంగా మాట నిలబెట్టుకుంటా అని హామీ ఇచ్చారు . లోకల్ లో ఏం జరుగుతుందో నాకు తెలుసు ఏం చేయాలో కూడా నాకు తెలుసు మునుముందు మీరే చూస్తారన్నారు. కస్తూరిబా స్కూల్ పరిసరాల్లో గల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు చెప్పాను కదా విద్యా, వైద్యానికి సంబంధించిన భూములు కబ్జా కు గురైతే వాళ్లు ఎంతటి వారైనా వారిని వదిలిపెట్టను వారి చేతినుండి ప్రభుత్వ భూమిని విడిపిస్తాను అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌కి కేటాయించారు కదా! మరి పట్టణంలో జరిగే వార సంత రోడ్డు మీద జరుగుతుంది వారికి ఈ వర్షాకాలంలో చాలా ఇబ్బంది అవుతుంది సర్ వారి పరిస్థితి ఏంటి? అని సూర్య విలేకరి ప్రశ్నించగా.. ఎవరికి అవసరమో.. వారిని వచ్చి నన్ను కలవుమను అవసరమైతే ప్రైవేట్ భవనం అయిన వారికి అద్దెకు తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత నాది అనడం కోస మెరుపు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దిలీప్ కుమార్, ఎంపిడిఓ సరోజ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం, డిసిసి ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, ఆర్టిఏ నెంబర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థులు జడ్పీ బాయ్స్ పాఠశాలకు
# ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ అందజేత

**రామకృష్ణాపూర్, జులై 09, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1990–91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ .30 వేల విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేశారు. బుధవారం పాఠశాలలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు మందమర్రి మండల విద్యాధికారి దత్తు మూర్తి చేతుల మీదుగా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు 1990– 91 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమన్నారు.ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల చదివిన ఇతర విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ .శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోమల, పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ లక్షెట్టి లక్ష్మణ్ మూర్తి, కో కన్వీనర్లు బావండ్ల పెల్లి శ్రీనివాస్, ఈదునూరి సారంగరావు, పి. రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






# ఉచిత నేత్ర శిబిరానికి భారీ స్పందన

**నస్పూర్, జులై 9, సూర్య మేజర్ న్యూస్:**

లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోదావరి, లయన్స్ క్లబ్ ఆఫ్ సఖి, లయన్స్ క్లబ్ అఫ్ గోల్డెన్ జూబ్లీ మంచిర్యాల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం విలేజ్ నస్పూర్ లో బుధవారం నిర్వహించినారు. ఈ శిభిరం లో దాదాపు 90 మంది నేత్ర పరీక్షలు చేయించుకోవడం జరిగినదని, అందులో 25 మందికి కి పైగా కాట్రాక్ట్ సర్జరీ చేయాలని అన్నారు. త్వరలో లయన్స్ క్లబ్ అఫ్ రేకుర్తి కంటి ఆసుపత్రి కి పంపిస్తామని లయన్స్ క్లబ్ యజమాన్యం తఅన్నారు. ఈ కార్యక్రమంలో, లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి పర్యటనకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో త్వరలో కేంద్ర మంత్రి పర్యటన ఉన్నందున జిల్లా అధికారులు తమ శాఖల పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఆదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి త్వరలో జిల్లాలో పర్యటించనున్న కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రమంత్రి పర్యటన జిల్లాలో ఉన్నందున అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు, పూర్తి సమాచారంతో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే పథకాల అమలుపై సమీక్షించనున్నారని, ఆస్పిరేషనల్ బ్లాక్ లో భాగంగా ప్రధానమంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జుగా పథకం అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. కేంద్ర మంత్రి పర్యటన 2 రోజులపాటు జిల్లాలో ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయని, అధికారులు తమ నివేదికలను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ తెలంగాణ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా విద్యాధికారి ఉదయ్ బాబు, పంచాయతీరాజ్ ఈ. ఈ. కృష్ణ, విద్యుత్ శాఖ ఎస్.ఈ.శేషరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మిలింద్, ముఖ్య ప్రణాళిక అధికారి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వరి జోషి, ఉద్యానవనాధికారి నదీమ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారులకు అనుకూలంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం

## .. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్

**తిర్యాణి జులై 09సూర్య మేజర్ న్యూస్**

పెట్టుబడి దారులకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ అన్నారు నాలుగు లేబర్ కోర్టులను వ్యతిరేకిస్తూ కార్మికులు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా తిర్యాణి మండలంలో ఆసంగటిత కార్మికులు ర్యాలీ నిర్వహించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కొమరం భీం




చౌరస్తాలో గల కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకోవచిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ అన్నారు దశాబ్ద కాలంలో కార్మిక వర్గం అనేక త్యాగాలు చెసి సాధించుకున్న 29చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను అమలకు బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది మండిపడ్డారు. అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో కార్మిక చట్టాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని తెలిపారు. కోడ్ అమలు జరిగితే కార్మిక సంఘాలు ఏర్పాటుకు కష్టమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్లకు బహుమతిగా ఇవ్వడమే కాక కార్మిక ఐక్యతను మతరాజకీయాలతో చెడగొట్టే ప్రయత్నం చేస్తోంది తెలిపారు. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఈ కోడ్ తీవ్ర అన్యాయం చేస్తుందని, దేశంలో అనేక ఉద్యోగాలు ఉన్న వాటిని భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది పేర్కొన్నారు. 282 రాష్ట్ర ప్రభుత్వం జీ వో ను తీసుకోవచి 8 గంటలు పని విధానం రద్దుచేసి 10 గంటల పనిని కార్మికులకు శ్రమ దోపిడీ చేస్తుంది ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ఎనిమిది గంటలు చేయాలిని డిమాండ్ చచేశారు.282 జీవో ను రద్దు చేయాలి అలాగే 49 జీవోను టైగర్ కన్జర్వేషన్ పేరుతో దాదాపు 300 పై గ్రామాలకు తీవ్ర నష్టం చేసే ప్రయత్నం మానుకోవాలని సూచించారు. 49 జీవోను రద్దు చేయాలి జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నీదులు మంజూరు చేయాలి డిమాండ్ చేశారు.కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి పేర్కొన్నారు దేశవ్యాప్తంగా దళితులపైజరుగుతున్న దాడులను అరికట్టాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కార్మికులు మరణిస్తే 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కార్మికులకు పాత పెన్షన్ విధానము పునరుద్ధించాలి ఎన్.పి.ఎస్ మరియు యు పి ఎస్ ను రద్దు చేయాలి బిజెపి మనువాద విధానం నశించాలి అని అన్నారు నాలుగు లేబర్ కోడ్ తో కార్మికులకు ఉద్యోగ భద్రత యూనియన్ హక్కులు వేతన హామీలు సామాజిక భద్రత ఇలా అనేక అంశాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల గౌరవాధ్యక్షులు సుద్దల తిరుపతి, అధ్యక్షులు గుండం శంకర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పార్వతి, భీమ్ భాయ్, చంద్రకళ శ్రీనివాస్, సుజాత, గ్రామపంచాయతీ కార్మికులు మధ్యన భోజన కార్మికులు ఐకెపి కార్మికులు ఆశా వర్కర్ హమాలి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలి

## - సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు చిన్నన్న

**తలమడుగు జూలై 9 సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం కార్మికులపై పని భారాన్ని పెంచి కార్మికులను కష్టపెట్టరని చూస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న అన్నారు. దేశవ్యాప్తంగా లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును తెలపడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చి కష్టపడే కార్మికులను ఆనందంగా ఉంచడానికి కాకుండా కష్టపెట్టడానికి చూస్తూ ప్రైవేటీకరణ మోజులో పడి కార్పొరేటర్లకు కోట్లల్లో మాఫీలు చేసి వాళ్ల కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నరు తప్ప కార్మిక కర్షకుల కోసం మాత్రం ఏ మాత్రం చూడడం లేదని మండిపడ్డారు. కార్మికులు పోరాడి కొట్లాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను ఈ ప్రభుత్వం 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులను శ్రమ దోపిడీ చేయడానికి 8 గంటల నుంచి 10 గంటలకు పైన పని చేయించుకునే అవకాశం ఉందని వీళ్ళకు ఇలాంటి జీతభత్యాలు పెంచకుండా రెగ్యులైజేషన్ చేయకుండా కనీస వేతనం ఇవ్వకుండా వీళ్ళ హక్కులనే కాలరాశి కావాలని కార్పొరేటర్ల గా కార్మికులను చూసి పనికి రాకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం దోహదపడుతుందని ఆరోపించారు. అంగన్వాడి ఉపాధ్యాయురాళ్లకు అనేక రకాలుగా పోషణ ఆపు రకరకాల యాప్ ల ద్వారా కష్టపెడుతూ కొన్ని గ్రామాలకు సిగ్నల్ కూడా సరిగ్గా ఉండవని ఐసిడిఎస్ ద్వారా ఒకే యాప్ తీసుకురావాలని కోరారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు గత ఆరు నెలల నుంచి జీవిత సత్యాలు వేయకుండా పనులు చేయించుకుంటున్నారని ఆరాపించారు. వీరి జీతాలు పెంచి ప్రతి నెల నెలకు జీతం పడాలని అంగన్వాడి టీచర్లను రెగ్యులర్ చేయాలని కార్మికుల పనుల సమయం యధావిధిగా కొనసాగించి కొత్త జీవో ద్వారా పని సమయాన్ని పెంచకుండా ఉండాలని ఏవైతే నాలుగు లేబర్ కోట్లు తెచ్చారు వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల ఈ ఒక్క రోజుతో ఆగేది కాదని దేశవ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరించారు. వారితోపాటు రైతులకు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించే జీవోను తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్నతో బీఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి మోట్టే కిరణ్ కుమార్,
పాటు కళావతి రాధా, విజయ, అశ్విని, మంజుల, భాగ్య, రమణ, మనిత, రాఖి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు వ్యాపారాభివృద్ధిలో ముందుండాలి

**సిరికోండ సూర్య మేజర్ న్యూస్**

మండలలోని పోన్న గ్రామలో మండల సమాఖ్యల అధ్వంరలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన జిల్లా డిఆర్ డిఎ ఎపిడీ గోవింద్ రావ్



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం బ్రుహత్తరమైన పథకాలను ప్రవేశ పెడుతూ మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్న సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించామన్నారు సమాఖ్యల ప్రగతి భవిష్యత్తు ప్రణాళికా పై చర్చించడం జరిగింది అన్నారు మండల లో ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు యూనిట్ల విజయవంతంగా చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న అయా మహిళా సంఘాల సభ్యులు వారి విజయాలను సభ్యులు తెలియ చేయడం జరిగిందని అన్నారు. యూనిట్లులు నిర్వహిస్తున్న సభ్యులను సన్మానం చేశారు మండల సమాఖ్య సంఘాల మహిళలు ముందుకు రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా డిపియం ఘను, డిపియం మండల స్పెషల్ ఆఫీసర్ సుగంధ, ఎపియం సంతోష్, సీసీలు లక్ష్మణ్, విఒఏ రాజు, లక్ష్మి, కళజాత, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**బేల, జులై 9, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండల కేంద్రంలోని శ్రీరామ ఆలయ కమ్యూనిటీ హాల్లో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ ఉపాధ్యక్షులు నరీ వినోద్ హాజరై మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణం కోసం విద్యార్థి పరిషత్ పని చేస్తుందని అన్నారు.నేటి యువత వివేకానంద ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం అలుపెరుగని ఉద్యమాలు, అంతులేని పోరాటాలు చేస్తూ విద్యార్థులకు, సమాజానికి ఏబీవీపీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్లు నిఖిల్, మహేష్,మాడహరీష్ రెడ్డి, మనోజ్ రెడ్డి,నార్లవార్ అజయ్, తరుణ్, పవన్ రెడ్డి,సాయి రెడ్డి,రిమ్స్ వైద్య బృందం,నాయకులు పాత్ రాజ్ నవీన్,బర్కాడే రాము,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం..ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బేల, జులై 9, సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పిహెచ్సి భవనాన్ని సందర్శించినప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కృషితో ఇప్పటికే జిల్లాకు కార్పరేట్ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ, పేషంట్ కేర్ ఆసుపత్రులను ఏర్పాటు చేశామన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు ఇంద్ర శేఖర్,మురలీధర్,దత్తానికం,రాము,రాకేష్,నవీన్తదితరులు పాల్గొన్నారు.



# పచ్చిరొట్టతో

# పుడమికి పోషణ

ఒకే రకమైన పంటల సాగు, అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వాడకం తదితర కారణాలవల్ల భూమిలోని పోషకాలు తగ్గిపోతున్నట్లు భూసార నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భూసారాన్ని పెంచేందుకు గతంలో పశువులు, గొర్రెల ఎరువును వేసి రైతులు భూమిలో కలియదున్నడం ద్వారా భూ సారం పెంపొందే విధంగా చూసేవారు. రానురానూ పల్లెల్లో ముఖ్యంగా ఆయకట్టులో పశు సంతతి గణనీయంగా తగ్గడంతో సేంద్రియ ఎరువుకు కొరత ఏర్పడింది. ఈ క్రమంలో వరి సాగు చేసే రైతులు భూసారాన్ని పెంపొందించడంతో పాటు పోషకాల రక్షణకు పచ్చిరొట్ట సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు.

**లక్షెట్టిపేట, జూలై 09, సూర్య మేజర్ న్యూస్,**

**ప్రత్యేక కథనం:**

పంటకు కావల్సిన పోషకాలను అందించేందుకు రైతులు మోతాదుకు మించి రసాయనిక ఎరువుల వినియోగిస్తున్నారు. దీనివల్ల భూసారం కోల్పోతుందని భూసార పరిశోధనా కేంద్ర నిపుణులు పేర్కొంటున్నారు. పంటలకు రకరకాల చీడపీడలు సోకుతాయి. పర్యావరణం దెబ్బతింటుంది. భూమిలో పంట మొక్కల ఎదుగుదలకు, దిగుబడికి అవసరమయ్యే పోషకాలను రక్షించేందుకు సేంద్రియ ఎరువుల వినియోగంతో అన్ని విధాలా మేలు చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. కాగా ఆయకట్టులో ఇతర ప్రాంతాల నుంచి మేత కోసం వలస వచ్చే జీవాలు, పశువుల మందలను కొందరు రాత్రివేళలో



తమ పొలాల్లో పడుకోబెట్టడం వల్ల వాటి మూత్రం, పేడతో భూసారం పెంపునకు కృషి చేస్తున్నారు. కాగా 800ఉన్న జీవాల మందను ఒక్కరాత్రి తన పొలంలో ఉంచడానికి మందల యజమానులకు రైతు 2000-2500 వరకు చెల్లించడంతో పాటు నాలుగు కిలోల బియ్యం, తాగునీటి వసతి కల్పించాల్సివస్తోంది. ఖర్చుతో కూడిన పనికావడంతో కొందరు రైతులు మందల జోలికి వెళ్లడం లేదు. తక్కువ ఖర్చుతో స్థూల సేంద్రియ ఎరువుగా పచ్చిరొట్టను సాగు చేస్తే భూసారం పెంచేందుకు రైతులు ఎక్కువగా పచ్చిరొట్ట సాగుకు మొగ్గుచూపుతున్నారు.

## 40-50 రోజుల సాగు

జీలుగు, జనుము, పిల్లి పెసర, పెసర, అలసందలను రైతులు పచ్చిరొట్ట సాగుకు వినియోగిస్తున్నారు. ఇవి మొగ్గ దశవరకు పెంచి సుమారు. (40-50 రోజుల కాలం) ఈ పంటలను దుక్కిలో కలియదున్నడం వల్ల పచ్చి ఆకులు నీటిలో మురిగిదమ్ము చేసే సమయంలో పూర్తి స్థాయిలో మట్టిలో కలిసిపోయి ఎరువుగా మారుతుందని అంటున్నారు. తక్కువ ఖర్చుతో భూమికి ఎక్కువ పోషకాలను అందిస్తుందని అంటున్నారు. ఆకుల్లో నత్రజని శాతం ఎక్కువగా ఉంటుంది. వీటి వేర్లలోని బుడిపెల్లో నత్రజని స్థిరీకరణ జరిగి మరలా మొక్కలకు అందేలా తోడ్పడుతాయి. వరినారు మడి విత్తడానికి 10 రోజుల ముందు పచ్చిరొట్ల విత్తనాలు దుక్కిలో చల్లుకుంటే నాటు వేసే సమయానికి దమ్ములో కలియదున్నుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూసారం పెరుగుతుంది. నాణ్యమైన దిగుబడులు పెరుగుతాయి.

## పచ్చిరొట్ట వైపు ఐదు వేలమంది రైతుల మొగ్గు

ఈ ఏడాది వానాకాలం సీజన్లో సుమారు 11.40లక్షల ఎకరాలు అంచనా వేయగా, అందులో వరి 5.25 లక్షల ఎకరాలు సాగు చేసే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అందులో జీలుగు 4,178 మంది. జనుము 700 మంది, పెసర 500 మంది రైతులు పచ్చి రొట్లను సాగు చేయగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 3,000 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు విక్రయించింది. కాగా రైతులు భూసార పరీక్షల ద్వారా భూసారాన్ని తెలుసుకుని నేలలో తగిన పోషకాలను గ్రహించి, పంటకు తగిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే పంట దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

## నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు

**- ఆర్. శ్రీకాంత్,**

**మండల వ్యవసాయ అధికారి, లక్షెట్టిపేట**



పచ్చిరొట్ల సాగుతో భూమి గుల్లబారుతుంది. నత్రజని అందుతుంది పంటకు ఉపయోగపడే సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెందుతాయి. రసాయనిక ఎరువులు ముఖ్యంగా యూరియా వాడకాన్ని బస్తా వరకు తగ్గించుకోవచ్చు. చీడపీడల వృద్ధి తగ్గుతుంది. నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. నేల సారవంతంతో ఏ పంట వేసినా మంచి దిగుబడులు సాధించవచ్చు. ఆరోగ్యకర పంటలను పండించవచ్చు. వీటి ఉపయోగంతో రసాయన ఎరువులను తగ్గించడం, తెగుళ్లు, తదితర చీడపీడలు పంటలకు సోకకపోవడంతో పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతుకు ఆదాయం వస్తుంది. సాధారణ పంటల సాగు కన్న పచ్చిరొట్ట ఎరువులతో సాగు చేసిన పంటలు అధిక దిగుబడులు వస్తాయి.

# ఘనంగా బోనాల జాతర

**మంచిర్యాల టౌన్, జులై 9,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణం హమాలివాడలోని బుధవారం కట్ట పోచమ్మ బోనాల జాతర అంగరంగ వైభవంగా సాగింది.హమాలివాడ



హనుమాన్- సాయిబాబా ఆలయం నుంచి ప్రత్యేక పూజలు అనంతరం హైదరాబాద్ నుంచి విచ్చేసిన జోగిని నిషా క్రాంతి ఆధ్వర్యంలో బోనాల జాతర ప్రారంభమైంది. జోగిని నిషా క్రాంతి బంగారు బోనం ను అందంగా అలంకరించి,పూజలు చేసి బంగారు బోనంతో కట్ట పోచమ్మ ఆలయం వరకు బయలుదేరింది.ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్ల మధ్య,డప్పుల చప్పుళ్ల,పోతరాజుల విన్యాసాల మధ్య బంగారం బోనం తలపై ఎత్తుకొని జోగిని నిషా క్రాంతి పూనకాలతో నృత్యాలు చేస్తూ స్థానిక మహిళల ఎత్తుకున్న బోనాలతో సహా కట్ట పోచమ్మ ఆలయం వరకు వెళ్ళింది.ఆలయంలో అమ్మవారికి బంగారు బోనంతో తొలి బోనం సమర్పించగా స్థానిక మహిళలు తీసుకొచ్చిన బోనాలను సైతం అమ్మవారికి సమర్పించారు.బోనాల జాతరకు ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హాజరుకాగా ఆలయంలో బోనాలు సమర్పించిన అనంతరం పూజల్లో పాల్గొన్నారు.బోనాల జాతరలో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా బోనాల జాతర దాదాపు రెండు గంటలపాటు ఘనంగా సాగింది.

## బుద్ధునితో నా ప్రయాణం నాటికను జయప్రదం చేయండి

**వాంకిడి, జూలై 9సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని నీ ముండే ప్రహ్లాద్ ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించనున్న బుద్ధునితో నా ప్రయాణం తెలుగు నాటికను విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు ప్రజలను కోరారు. బౌద్ధ ధర్మశాస్త్రానికి ప్రతిరూపంగా రూపొందించిన ఈ నాటిక ద్వారా, యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతిని ఆలింగనం చేసుకోవాలని బాగ్వాన్ బుద్ధుడు చేసిన సందేశాన్ని వినూత్న కోణంలో ప్రదర్శించనున్నారుఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజిలు మాట్లాడుతూ,"ప్రపంచానికి శాంతి మార్గాన్ని బుద్ధుడు చూపిన విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్న ఆత్మీయ ఉద్దేశంతో ఈ నాటికను ప్రదర్శిస్తున్నాం"అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నుంచి మాజీ డీజిపి ఆంజనేయ రెడ్డి, లతారాజ్ ఫౌండేషన్ మరియు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చైర్మన్ కె.కె రాజా,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు తదితరులు హాజరుకానున్నారుఈ నాటికలో బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, వర్షవాస్ కమిటీ అధ్యక్షులు పాండుజి జాడే, సంఘ నాయకులు జయంత్ కుమార్,రోషన్ ఉప్రే,ప్రతాప్,మనోజ్, జయరాం, దుర్గం దీపక్, స్వాగత్, మారుతి, ఇంద్రజిత్, చునార్కర్ లడ్డు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి -ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా

**వాంకిడి జూలై 9సూర్య మేజర్ న్యూస్ :** వసతీ గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం మండలంలోని వసతి గృహాలు, గిరిజన పాఠశాలలు, లింబుగూడలోని మల్టి పర్పస్ సెంటర్, మండల ప్రభుత్వ ఆసుపత్రిని ఆడిషనల్ కలెక్టర్ దీపక్ తివారితో కలిసి సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సూచించారు. సబ్జెక్టుల వారిగి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో వసతి గృహ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆన్నారు. ప్రతీ రోజు వంట గది, స్టోరూం. తాగు నీరు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదుల్లో పాఠాలు చెప్పి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతీ విద్యార్థికి చదవడం రాయడం రావాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మండల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నీ రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యుడు వినయ్ ఉప్రేకు సూచించారు. ప్రజల సౌకర్యార్థ నిర్మించిన మల్టీ పర్పస్ సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేయింటింగ్ మరమ్మతుల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటిడివో రమాదేవి, వివిద శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**జన్నారం, జూలై 09, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు కాంగ్రెస్ నాయకులు స్వీట్లు తినిపించారు. బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఆమె మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్,మాణిక్యం, జిల్లా మండల నాయకులు సుభాష్ రెడ్డి, రియాజుద్దీన్, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, నోముల రాజ్ కుమార్, సోహెల్ షా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

**బెల్లంపల్లి, జులై 09, సూర్య మేజర్ న్యూస్:**




ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ఆర్థిక విధానాలు మరియు లేబర్ కోడ్స్ తో రద్దు అయ్యే కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా జులై 9న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ పిలుపుతో ఒక్కరోజు సమ్మెలో పోస్టల్ ఉద్యోగులు అఖిలభారత తపాలా ఉద్యోగుల సంఘం తరపున పాల్గొనడం జరిగింది. పోస్టల్ డిపార్ట్మెంట్లో నూతనంగా ప్రవేశపెట్టిన అటువంటి ఐడిసి నీ తక్షణమే విరమించుకోవాలని గ్రూప్ సి రికగ్నైజేషన్ ను వెంటనే పునరుద్ధరించాలని యూనియన్ నాయకులు గ్రామీణ డాగ్ సేవక్ మంచిర్యాల బ్రాంచ్ కార్యదర్శి పి సత్యనారాయణ తెలిపారు. తర్వాత సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులందరూ కలిసి కాంటా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల ధర్నా

**కాగజ్నగర్ టౌన్, జూలై 9, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు బుధవారం ఆసిఫాబాద్ జిల్లా టి జి పి ఈ జె ఎ సి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు విధుల బహిష్కరణ చేసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా




చైర్మన్ విలాస్, కన్వీనర్ ఎమ్మాజీ సతీష్ మాట్లాడుతు విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వాలు విరమించుకోవాలని అన్నారు.ఎన్ సి సి ఓ ఈ. పిలుపు మేరకు జులై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపు ఇచ్చిన సందర్భంగా ఈపిలుపుకు సంఘీభావంగా రాష్ట్ర జేఏసీ.పిలుపు మేరకు ఈ రోజు రాష్ట్రంలోని అన్ని డివిజన్ ఆఫీసుల ఎదురుగా, సర్కిల్ ఆఫీసుల ఎదురుగా, పని బహిష్కరించి భోజన విరామ సమయము నందు నిరసన కార్యక్రమాలు (ధర్నా) నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కో కన్వీనర్ ఇర్ఫాన్ అహ్మద్, 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, 327 యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా నాయకులు జగన్మోహన్, శ్రీనివాస్, రమేష్, మురళి, రామకృష్ణ, ప్రవీణ్, జనార్ధన్, కిషన్,ఆంజనేయులు, ధర్మయ్య, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి ప్రోటోకాల్ ప్రకారం
## భూమి పూజ చేసిన బిజెపి ఎమ్మెల్యే

**కాగజ్ నగర్, జూలై 9 , సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని వార్డు నంబర్ – 8 ద్వారకా నగర్లో ఈ రోజు బుధవారం సందీప్ యాదవ్ –



అనూష కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ పథకంలో భాగంగా నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన భారతీయ జనతా పార్టీ కి చెందిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రణాళికాబద్ధంగా ఇంటి నిర్మాణం చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డులో నెలకొన్న పలు సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, మాజీ కౌన్సిలర్లు సింధం శ్రీనివాస్, బాల్క శ్యామ్, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, నాయకులు గజ్జల లక్ష్మణ్, చిప్పకుర్తి శ్రీనివాస్, నికోడే అర్జున్, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా భైంసాలో ఆశా వర్కర్ల ధర్నా

**భైంసా టౌన్,జూలై 09,సూర్య మేజర్ న్యూస్**

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా భైంసా పట్టణంలోని బస్టాండ్ ముందర సిఐటియు ఆధ్వర్యంలో ఆశావర్కర్లు ఆందోళనకు



దిగారు.ర్యాలీగా వచ్చి బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు.అలాగే మానవహారంగా ఏర్పడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రం 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఆశావర్కర్ల సంఘం అధ్యక్షురాలు విజయ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భైంసా మండలంలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

### -సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం - శ్రీనివాస్
### కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు నిరసనగా

**కౌటాల 9జూలై సూర్య మేజర్ న్యూస్**

దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో కౌటాల మండల కార్మికులు బుధవారం పెద్ద ఎత్తున పాల్గొని. స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి కార్మికుల ర్యాలీ ప్రారంభమై పట్టణ వీధుల గుండా పెద్ద ఎత్తున కార్మికులు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్ త్రివేణి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి బ్రిటిష్ వారిపై సైతం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను కార్పొరేట్ ల ప్రయోజనం కోసం తీసుకువచ్చిందని విమర్శించారు.ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు సమ్మె చేసే




హక్కును సైతం ప్రశ్నార్థకం చేశారని , యూనియన్ ల ఏర్పాటు యాజమాన్యాల కనుసన్నల్లో జరిగే విధానం తీసుకువచ్చారని విమర్శించారు.యూనియన్ గుర్తింపు ఎన్నికలలో 51 శాతం వస్తే తప్ప గుర్తింపు ఎన్నికలు లేకుండా చేశారని విమర్శించారు.నేడు పరిశ్రమలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే మరింత పెరుగుతాయని ఇప్పటికే నామమాత్రంగా ఉన్న ఫ్యాక్టరీ ల ఇన్స్పెక్టర్ ల తనిఖీలు భవిష్యత్ లో లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్ త్రివేణి మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇంప్లిమెంటేషన్ నోచుకోలేదని ప్రభుత్వం ఉద్యోగులకు గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నగేష్ జిల్లా కమిటీ సభ్యులు మోరేశ్వర్. మొగ్ర ,శారద.జిజాబాయి. తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటుదామని ఎమ్మెల్యే వస్తే
## తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్న ఉపాధ్యాయులు?

**కాగజ్నగర్, జూలై 9, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక , ఉన్నత పాఠశాలల ఆవరణలో ఈరోజు బుధవారం మొక్కలు నాటి వన మహోత్సవాన్ని నిర్వహించిన బిజెపి పార్టీకి చెందిన సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వన మహోత్సవాన్ని పండగ లాగా నిర్వహించి మొక్కలను కాపాడుకోవాల్సిన



బాధ్యత విద్యార్థులపై ఉందని తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, తహసిల్దార్ ప్రమోద్, ఎంపీడీవో రమేష్, ఎంఈఓ హనుమంతు, బిజెపి నాయకులు ధోని శ్రీశైలం,కుంచాల విజయ్,రాజేందర్ గౌడ్, మోతిరాం, తిరుపతి గౌడ్, మధుకర్, చందు, మహేష్, శ్రీనివాస్, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు చదువులతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభ కనబరచాలి

### - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

గర్ల్స్ జూనియర్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ పోటీలు రామకృష్ణాపూర్ పట్టణం ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. నేటితరం విద్యార్థులు చదువుతో క్రీడల్లో రాణించాలని సూచించారు. అలాగే క్రీడలతో దేహ ధారుడ్యం



పెంపొందుతుందని, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పలు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, జిల్లా ఫుట్ బాల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు సాగర్ రెడ్డి, పనాస రాజు, పిడిటి లు పాల్గొన్నారు

## ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్
## పార్టీలో చేరిన చింతల్ బోరి గ్రామ నాయకులు

**నేరడిగొండ జులై 9 సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చింతల్ బోరి గ్రామ నాయకులు చేరినట్లు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర విశాల్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ తెలిపారు. చింతల్ బోరి నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి చేరినట్లు తుల అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా చింతల్ బోరి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలతో ప్రజల్ని అభివృద్ధి చేసిందని, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని గ్రామ నాయకులు తెలిపారు. పదేళ్లుగా ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని చింతల్ బోరి నాయకులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన పేదవారందరికీ రేషన్ కార్డులు ఇచ్చిందని, పేద ప్రజలకు సన్న బియ్యం ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా, రుణమాఫీ, వడ్డీలేని రుణాలు,రాజీవ్ వికాస్ పథకం తెచ్చిందని ఈ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తుల అరుణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముండే, గాజుల పోతన్న,సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ భత్తుల పిపిసి ఎస్ డైరెక్టర్ పోశెట్టి,ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్,సోనాల గ్రామ పట్టణ అధ్యక్షులు అనిల్ భోజన, బీసీ సెల్ చైర్మన్ శ్రీరామ్ గైక్వాడ్, సంతోష్ దాన్వే,దేవిదాస్, గంగారం తన్వే,జాదవ్ సదానంద్, కోరుట్ల, వినోద్,మారుతి మోహన్, దొండిబా తదితరులు ఉన్నారు



# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మికుల డిమాండ్

**కాగజ్నగర్ జులై 9 సూర్య మెజర్ న్యూస్**

కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా బుధవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగజ్‌నగర్‌లో స్థానిక బాలభారతి హై స్కూల్ నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి, కార్పొరేట్‌ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కొత్త కోడ్‌ల వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు %ఓంవశ్రీట%




అనిశ్చితమవుతోందని, యూనియన్‌ల ఏర్పాటు యాజమాన్యాల కనుసన్నల్లో జరుగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. యూనియన్ గుర్తింపు ఎన్నికలలో 51 శాతం వోటు తప్పనిసరి చేసిన విధానం తీవ్రంగా నిరుత్సాహపరిచే విధంగా ఉందని ఆయన తెలిపారు. లేబర్ కోడ్‌ల అమలుతో పరిశ్రమల్లో ఇప్పటికే జరుగుతున్న ప్రమాదాలు మరింత పెరుగుతాయని, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు పూర్తిగా లుప్తమవుతాయన్న ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి మాట్లాడుతూ, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు కావడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించి, వారికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి కూషన్న రాజన్న, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నగరం పద్మ, ఉపాధ్యక్షులు శంకర్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**- సమ్మెతో మూగబోయిన గని ప్రాంగణాలు**

**- సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు**

**మందమర్రి, జులై 9, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మికుల ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధాతథంగా



అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేశారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మిక హక్కులు, చట్టాల పరిరక్షణ కోరుతూ ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బుధవారం సింగరేణిలో పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. జిల్లాలో సింగరేణి విస్తరించి ఉన్న బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్ ల పరిధిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా స్తంభించింది. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయుసీతో పాటు అన్ని జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పాటై సమ్మె ఆవశ్యకతపై గత పది రోజులుగా గనులు డిపార్ట్మెంట్ల వారీగా గేట్ మీటింగ్ లు నిర్వహిస్తూ కార్మిక చట్టాల మార్పు వల్ల కలిగే నష్టాలను కార్మికులకు వివరిస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కుల పరిరక్షణకు సమ్మె ఆయుధమని, సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు వివరించడంతో మెజారిటీ కార్మికులు సమ్మెకు సన్నద్ధమై సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనీ తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తం చేశారు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ ఉపరితలంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులతో పాటు, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా పూర్తిగా నిలిచిపోయింది. కార్మికుల సమ్మెతో నిత్యం కళకళలాడే కోల్ బెల్ట్ రహదారులు కార్మికుల సందడి లేక నిర్మానుష్యంగా మారాయి. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సమ్మె సంపూర్ణం

జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్ల లో సమ్మె విజయ వంతం అయింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం నుంచి 1, 2 ,3, భూపాలపల్లి, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాలలోని కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి స్తంభించి యజమాన్యానికి సుమారు 76 కోట్ల నష్టం వాటిల్లగా, కార్మికులు 13.7 కోట్లు వేతన రూపంలో నష్టపోయారు.

## బోసిపోయిన గని ప్రాంగణాలు

సింగరేణి కార్మికులతో నిత్యం కళకళలాడే బొగ్గు గనులు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెకు మద్దతుగా నిలవడంతో సింగరేణిలోని బొగ్గు గనులు కార్మికుల సందడి లేక నిర్మానుష్యంగా మారాయి. నిత్యం కార్మికులతో కలకల లాడే గని ప్రాంగణాలు సమ్మె మూలంగా బోసిపోయి దర్శనమిచ్చాయి. గనుల్లో అత్యవసర కార్మికులు మినహా మిగతా కార్మికులు విధులకు హాజరు కాక పోవడంతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచి పోయింది.



## సమ్మెకు మద్దతుగా ఆందోళనలు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెకు మద్దతుగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరస నలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బెల్లంపల్లిలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మందమర్రిలో సిఐటియు ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టగా, ఏఐటియుసి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం నుండి మార్కెట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. శ్రీరాంపూర్ లో సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా చేపట్టి లేబర్ కోడ్ ల జీవో కాపీలను, దిష్టి బొమ్మను దహనం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, ఆందోళనలతో సింగరేణి వ్యాప్తంగా మోడీ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నినాదాలతో మారుమోగింది. ఏది ఏమైనప్పటికీ సింగరేణి వ్యాప్తంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కావడంతో జాతీయ కార్మిక సంఘాలలో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. ఇదే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించి 10 గంటల పని విధానానికి స్వస్తి పలికాల్సిన అవసరం ఉందని మెజార్టీ కార్మికులు అభిప్రాయ పడుతున్నారు.

## జీవో నెంబర్ 282 కు వ్యతిరేకంగా

నాలుగు లేబర్ కోడ్ లు అమలును నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతానికి కార్మిక సంఘాలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలోనే, రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ జిఓ నెంబర్ 282 జారీ చేసింది. నాలుగు లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, వేతన భత్యాలు వంటి పోరాడి సాధించుకున్న అనేక రకాల సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉందని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చి కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 282 జీవో జారీ చేయడం పట్ల కార్మిక వర్గం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని కార్మికులు మండిపడుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీఓ 282 ను వెనక్కు తీసుకోవాలని కార్మిక వర్గం డిమాండ్ చేస్తుంది. లేకుంటే రానున్న రోజుల్లో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవో 22 ప్రభావం చూపెట్టకముందే వెంటనే జీవోను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

### సొంతింటి కల నెరవేరిన వేళ..

# లబ్ధిదారుల కళ్ళలో ఆనందం

**అనర్హులుగా ఎవరైన ఉన్నట్లయితే తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయండి - ఆర్డీవో శ్రీనివాసుల,**

**రామకృష్ణాపూర్, జులై 09, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్రూం ఇండ్లను రెవెన్యూ అధికారులు బుధవారం



కేటాయించారు. స్థానిక సింగరేణి ఆర్కేసిఓఏ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో లబ్ధిదారుల సమక్షంలో ఆర్డీవో శ్రీనివాసుల, తహసిల్దార్ సతీష్ కుమార్ ముందుగా వికలాంగులకు పదమూడు ఇండ్లను అలట్మెంట్ చేసిన అనంతరం ఇతరులకు అలట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో నిర్మించిన 286 ఇండ్లకు గాను 230 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికి అనర్హులుగా ఎవరైన ఉన్నట్లయితే తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చున్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండానే పారదర్శకంగా అందరి సమక్షంలోనే ఇండ్ల కేటాయింపు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆటోను డీ కొట్టిన లారీ.. ఆటో డ్రైవర్ మృతి

**మందమర్రి, జులై 9, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని అందుగులపేట గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీ ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడి మరణించాడు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం, రేచిని గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గోమాస తిరుపతి (29) తన స్నేహితుడైన గువ్వల కిషోర్‌తో కలిసి కిరాయి నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి తిరిగి మంగళవారం రాత్రి తాండూరుకు వెళుతుండగా మార్గ మధ్యలో అందుగులపేట సమీపంలోని ఇండియన్ ఆయిల్



పెట్రోల్ బంక్ సమీపంలో ఆటోను గుర్తుతెలియని లారీ వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న గోమాస తిరుపతి, గువ్వల కిషోర్‌లకు గాయాలయ్యాయి. తిరుపతికి తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కెల్విన్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుదవారం మృతి చెందారు. ఈ మేరకు మృతుని తమ్ముడు గోమాస రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## నూతన ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ ను సన్మానించిన గిరిజన ఐక్యవేదిక నాయకులు

**నేరడిగొండ జులై 9 సూర్య మేజర్ న్యూస్:**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల సబ్ ఇన్స్పెక్టర్ ఇమ్రాన్ ఖాన్ ను గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గిరిజన నాయకులు మహేందర్ జాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహిస్తానని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత చెడు దారుల్లో పోకుండా మంచి మార్గంలో నడిపించేందుకు తాను కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మండల ఇన్చార్జి రాథోడ్ సందీప్, జిల్లా ఇన్చార్జి పాండు నాయక్ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు .

